ఏవియానికా

# Avionica

एवियानिका

P. V. SUBBARAYUDU,
H. NO. 8-78, GAUTHAM NAGAR,
P. O. BOWINPALLY,
SECUNDERABAD - (A. P.)

HOUSE MAGAZINE OF HAL HYDERABAD DIVISION



HON'BLE RAKSHA MANTRI

## SHRI K. C. PANT

VISITS OUR DIVISION ON 13-6-1987



ప్రతాప వెంకట సుబ్బారాయుడు

వర్షం, వర్షం ధారాపాతంగా, నింగిని, నేలను ఏకం చేస్తూ ఉరుములు మెరుపులతో, కురుస్తూనే వుంది, దిన కరుని లేయెండ కొరకు ముఖం వాచినట్టుగా ఎదురు చూస్తున్నారు ప్రజలు.

వార్తలు విన్నప్పటి నుండి భాస్కర్ మనసు మనసులో లేదు, అతని హృదయం భయాందోళనలతో డోలాయానంగా ఊగిసలాడుతోంది. అతని మనసునిండా ప్రశ్నలు,'గోదావరి నదికి గండి పడిందా? చుట్టుపక్కల వున్న ప్రాంతాలు వరద తాకిడికి గురయ్యాయా? ఈ వరదల్లో అమ్మా, చిన్నాకు కూడా ఏమన్నా ఆపద సంభవించిందా? హె భగవాన్ అలా కాకూడదు! వారికే ప్రమాదం కలగకూడదు. ఏమి తోచని దిక్కుమాలిన పరిస్థితిలో వున్నాడు తను, పోనీ వెళ్ళి చూసి ధ్దామంటే, వంతెనలు కూలి పోవడం మూలాన ప్రయాణ సాధనాలను ఆపి వేసినారట, తను మాత్రం ఏం చేయగలడు? ఇక్కడి నుండి దైవ ప్రార్థన చేయడం తప్ప' అతని గుండెల్లో అగ్ని పర్వతాలు బ్రద్దలౌతున్నాయి. నిశ్చేతనంగా ఏడుస్తుకుర్చీలో కూర్చున్న అతని కళ్ళు రేడియోని దైన్యంగా చూస్తున్నాయి, ఇంత భయంకర మయిన వార్తని తనకెందుకు వినిపింప చేసావన్నట్టుగా!

"ఏమిటి శ్రీవారు దీర్ఘంగా ఆలోచిస్తున్నారు, మీ ఆలోచనలకు కామా పెట్టి, వేడి వేడి కాఫీ ఒక కప్పుడు త్రాగి ఆలోచించండి" అని దగ్గరికి వచ్చిన ఆమె భర్త తీవ్రంగా ఆలోచిస్తున్నాడని పసిగట్టింది. కాఫీ కప్పు టీపాయ్ మీద పెట్టి భర్త దగ్గరగా కూర్చుంది.

భార్య వంక నిశ్చలంగా ఒకమారు చూసి తను వార్తల్లో విన్న విషయం ఆమెకి చెప్పాడు.

"ఏమండి, మీరు చెప్పే విషయం....." అడగటంలో ఆ తురుపాత స్పష్టంగా కనిపిస్తోంది.

'నిజమే ఉషా, ఇప్పుడే విన్నాను". అన్నాడు

'అయితే .... అయితే .... చిన్నా ....." ఆపైన మాట్లాడ లేక పోయింది.

"నాకు అదే భయంగా వుంది ఉషా" అతని చెయ్యి ఆమెని ఓదార్చ డానికికంటు, ఆమె తలను నిమురుతోంది.

ఆమెకి ఇంక దుఖః ఆగింది కాదు, గట్టిగా ఏడ్చేసింది. ఆమె కళ్ళు నుండి బయట వర్షంతో సమానంగా అశ్రువులు ధారలు కట్టాయి. భర్త ఓదార్పుతో, చల్లని గాలి తగిలిన మేఘమే అయింది ఆమె మనసు, ఆమెని ఎలా ఓదార్చాలో అతనికి తెలియడం లేదు. అవును ఏమని ఓదార్చ గలడు? అతను ఆమె వంక అలాగే చూస్తున్నాడు. నిర్లిప్తంగా. ఆమె ముఖంలో విషాదం స్పష్టంగా కనిపిస్తోంది. ఆమె మనసులో ఒకే ఆలోచన 'చిన్నా' తమకు దక్కదా? ముద్దొచ్చే మాటలు ఇక ముందు వినరా? తమ వద్దకు పరిగెట్టుకుంటూ వచ్చే, చిన్నా, ఇకరాడా? ఆ చిన్నావి అడుగుల సవ్వడులు తాము వినలేరా?' ఆమె గుండెల్లో పగిలిన అగ్ని పర్వతం లావా, కళ్ళనుండి కన్నీళ్ళుగా వస్తున్నట్టుగా వుంది. ---------------'చిన్నా కేమైనా అయితే తాము బ్రతకలేరు. దేముడికి దణ్ణం పెట్టుకుంది చిన్నకేం కాకూడదని, 'చిన్నాకేం కాకుండా వుంటే ముగ్గురం కలిసి తిరుపతి వస్తామని' మొక్కుకుంది, ఆమె మనసులో వేయి దేముళ్ళకు మౌన ప్రార్థన చెసింది.

ఆమెకి మనసులో చిన్నా మాటలు గుర్తొచ్చాయి, "అమ్మా !ప్రక్కింటి ఆంటీ బిస్కట్ పెట్టి ముద్దు పెట్టుకుంది." అనే వాడు, చక్రాలవంటి కళ్ళు గుండ్రంగా తిప్పుతూ.

"ఎక్కడమ్మా" అనితాను అడిగితే.

"ఇక్కడ" అని గులాభీలాంటి బుగ్గని చూపించేవాడు, వాడి బుగ్గని చూస్తే ఆమెకి కూడా ముద్దొచ్చి గట్టిగా ముద్దెట్టుకునేది. ఆ బుగ్గమీద ఎర్రగా కందిపోయినట్టుగా అయ్యేది.

"అమ్మా" మరే, తనకు కూడా ముద్దీయమంది. నేను పరిగెత్తుకు వచ్చేశాను." అనేవాడు.

"తప్పుకదూ! అలా ముద్దియ్యక పోతే, ఈసారి నీకు బిస్కట్ పెడుతుందా?, ఆవిడ పెట్టిన బిస్కట్ తిని ఆవిడకు ముద్దియ్యకపోతే నీమీద కోపం రాదూ" అని తనంటే,

"సరే, ఈసారి నుంచి ముద్దిస్తాలే అమ్మ ఆంటీకి" అని తన నడుమును కౌగలించుకునే వాడు, అప్రయత్నంగా ఆమె చేతులు నడుము మీదకు వెళ్ళాయి. ఆమెకళ్ళనుండి జాలు వారిన కన్నీటి బొట్లు భాస్కర్ పాదాలమీద పడ్డాయి.

అమె కన్నీళ్ళు తుడిచి, ఆమె ముఖాన్ని ఎత్తి ఓదార్చుతున్నట్లు గా చూసాడు. ఆమెవంక. భర్త వంక చూసింది. అతని కళ్ళు ఎర్రగా వున్నాయి. మనసులో జరిగే అంతర్మధనానికి ప్రతీక గా తను స్త్రీ కాబట్టి బయటకి ఏడుస్తోంది. కాని అతను మొగవాడు గనక మనసులో మౌనంగా రోదిస్తున్నాడు, అతని చేతిని గట్టిగా పట్టుకుంది.

భాస్కర్ మనసులో ఆలోచిస్తున్నాడు, తను ఆఫీసు నుండి రాగానే, "నాన్నాడు, నాన్నాడు" అని అప్పటికే శుభ్రంగా తయారయి తనకోసం ఎదురు చూస్తు న్న చిన్నా జ్ఞాపకం వచ్చాడు, అతనిని అటునుంచి అంటే పార్కు కి తీసికెళితేగాని ఊర్కోనేవాడు కాదు, ఇప్పుడు తనను పార్కు కి తీసికెళ్ళమని అడిగే చిన్నా అతని హృదయం ఆక్రోశించింది.

ఇద్దరి హృదయాల్లోను విషాదం, ఇద్దరూ దేవుళ్ళకు మనసులోనే మొక్కు కుంటున్నారు. చిన్నాకేం కాకూడదని. విధి నిర్ణయం ఎలావుందో ఎవరు చెప్పగలరు?

భాస్కర్ ఒక ప్రైవేట్ ఫాక్టరీలో చెప్పదగ్గ స్థాయిలోనే వున్నాడు. అతనికి భార్య ఉషకు భర్తంటే గౌరవ, ప్రేమ, ఈ దంపతులకు ఒక బాబు ముద్దు పేరు 'చిన్నా' వయసు ఐదు సంవత్సరములు, అల్లరి చేస్తాడు గాని, అది ఆనందింప చేసేదే కాని, నొప్పించేదిగా వుండదు, చుట్టుపట్ల వారికి 'చిన్నా' అంటే ప్రాణం, అతడి బుగ్గ మీద ఎన్ని ముద్దులు చోటు చేసుకుంటాయో? ఎవరికి తెలీదు, అందరూ ఎత్తుకుని ముద్దాడే వారే, చిన్నా కూడా అందరితో కలిసిపోయి వారితో ఆడుకుంటున్నాడు.

భాస్కర్ తల్లి సుభద్రమ్మ, నరసాపురంలో వుంటుంది. ఆస్తిపాస్తులు వున్నాయి. భర్త పంచ ప్రాణాలు విడిచిన ఆ ఇంటిలోనే తన అసువు కూడా చాలించాలని ఆవిడ సంకల్పం, అందుకే ఆ ఇంట్లో ఒంటరిగా కాలం గడుపుతోంధి. ఆవిడకు భాస్కర్‌ను, కోడలిని ముఖ్యంగా చిన్నాను చూడాలని అనిపించినపుడు భాస్కర్ వద్దకు వస్తుంది. చిన్నా అంటే ఆవిడకు ఎంత ప్రాణం అంటే ఉన్నంత కాలం చిన్నాను విడిచి వుంటుందికాదు. చిన్నాను దగ్గర కూర్చోబెట్టుకుని అనేక కథలు చెప్తుండేది. ముఖ్యంగా బాలకృష్ణుని లీలలు చెప్తుంటే, చిన్నా లేచి "నేనూ శ్రీకృష్ణుణ్ణే నానమ్మా" అంటూ పరిగెత్తితే, వాడ్ని పట్టుకుందామని పరిగెత్తి, వయో భారంతో ఆయాసంతో ఒగర్చుతుంటే, "ఆయాసంగా వుందా? నానమ్మా సరే పరుగెత్తనులే" అంటూ ఒళ్ళో కూర్చుంటే, వాడి బుగ్గలు అభిమానంగా పుణికేది. ఆవిడ ఎంత కాలముంటే అంతకాలం ఆవిడతో ముద్దు, ముద్దు మాటలు చెపుతూ కాలక్షేపం చేసేవాడు. ఆవిడ తిరిగి వెళ్ళిపోతున్నప్పుడు, ఇద్దరి ముఖాల్లోను విచారమే, అలాగే విడవలేక, విడవలేక, ఒకరినుండి ఒకరు విషాదంగా విడిపోయేవారు.

కాని, ఈసారి ముద్దులు మూటగట్టే చిన్నాను విడచిపెట్టి పోబుద్ధి కాలేదు. తన ప్రయాణం కోసం రిక్షాను తీసుకొచ్చిన భాస్కర్‌తో "ఒరే భాస్కర్ ఒంటరిగా నిశ్శబ్దంగా, కాలం గడుపుతున్న నాకు మీ ఇంటి కొచ్చినప్పుడేరా ఆనందంగా వుండేది. ఎందుకో ఈసారి చిన్నాను విడిచిపెట్టి పోబుద్ధి కావటం లేదురా, ఇంటికెళ్ళిన తరువాత విచారంగా వున్న వాడి ముఖమే కనిపిస్తుందిరా నాకు, ఈసారికి వాడ్నినాతో పంపించరా" నాకు కాస్త కాలక్షేపంగా వుంటుంది. అప్పుడప్పుడు మేమిద్దరం వస్తుంటాముగా, కాదనకురా." దీనంగా అడుగుతున్న ఆతల్లిని కాదనలేక పోయాడు, భాస్కర్. భార్యనికూడా వొప్పించి తల్లితో చిన్నాని పంపించేసాడు.

సుభద్రమ్మగారు వుండేది గోదావరికి సుమారు దూరంలో వున్న నరసాపురం అవటంతో తల్లి, చిన్నా ఏమయ్యారో? అని బాధ పడుతున్నాడు, భాస్కర్.

వరదలు క్రమంగా తగ్గుముఖం పట్టాయి. అనాటివార్తల్లో వరదలకు అనేక ప్రాంతాలు నీట మునిగి పోయాయని, వరదల్లో అసువులు కోల్పోయిన వారిసంఖ్య నూట ఇరువది మంది అని, వంతెనల పునర్నిర్మాణం పూర్తయిందని, ప్రయాణ సాదనాలు తిరిగి ప్రారంభ మయ్యాయని.....చెప్పారు.


శ్రద్ధగా వార్తలు వింటున్న భాస్కర్ అఖరి విషయం విని గబగబ లేచాడు. ముఖం కాళ్ళు చేతులు కడుక్కుని, సూట్‌కేసులో రెండు జతల బట్టలు, మందులు, కొంతడబ్బు వేసుకుని "ఉషా, నేను ఊరెళ్తున్నాను జాగ్రత్తగా వుండు" అని చెప్పి హడావుడిగా బయల్దేరాడు.

"వెళ్తున్న భర్తను చూసింది నిర్లిప్తంగా, ఆమె ముఖం వాడిపోయి వుంది. కళ్ళ క్రింద నల్లటి చారికలు వున్నాయి.

అప్పటికి మూడ్రోజులైంది, ఏదో బ్రతకడానికన్నట్లు కొంచెం ఎంగిలి పడడం, ఒకరు బాదపడ్తారని ఒకరు మౌనంగా రోదించడం జరుగుతోంది. ఆమె చిరునవ్వులు చిందిస్తున్న చిన్నా ఫోటో వంక చూస్తూ వుండిపోయింది.

నరసాపురం చేరిన భాస్కర్ ఆశ్చర్యపోయాడు, ఇది తన ఊరేనా అని, ఊరంతా బురద బురదగా, అడుగు వేసి అడుగువేయడం యాతనగా వుంది. ఊరంతా స్మశాన నిశ్శబ్దం తాండవం చేస్తోంది. చచ్చిన జంతువుల కోసం ఆకాశంలో తిరుగాడుతున్న రాబందులను, కుక్కలను చూస్తుంటే అతడికి ఒళ్ళు గగుర్పొడుస్తోంది. కళేబరాల నుండి వస్తున్న దుర్గదం అతడి కడుపులో త్రిప్పింది. తిండి నిద్రా లేకుండా వున్నాడేమో భళ్ళున వాంతి చేసుకున్నాడు.

నెమ్మదిగా తన ఇంటివైపు నడక సాగించాడు. దూరంగా కనిపిస్తున్న రాముల వారి గుడిని చూసాడు. గోడలు కూలిపోయి, వరదనీటి బురద చారికల వల్ల నల్లగా కనిపిస్తున్న తెల్లని గోడలను చూసి, గుడి దగ్గరగా వచ్చాడు. శ్రీరామ నవమికి ఆడంబరరగా వేడుకలు జరిగే గుడి ఇదేనా అనుకున్నాడు. లోపల చెత్తా, చెదారం మద్య ఒక ప్రక్కకు ఒరిగి పోయిన రాముల వారి విగ్రహం చిరునవ్వులు చిందిస్తోంది. భాస్కర్ విగ్రహం వంక సూటిగా చూస్తు మనసులో అనుకున్నాడు. "చూడు స్వామి నీవు సృష్టించిన ప్రళయంతో స్మశానంగా మరిన ఈ ప్రాంతాన్ని చూసి నవ్వుతున్నావేమో? నీకు నిత్యం దీప, ధూప నైవేద్యాలు పెట్టే ఊరు వల్లకాడుగా మారినందుకు నీ అతీగతి చూసేవారు లేనందుకు బాధపడాలయ్యా 'బాధ పడాలి', అని అనుకున్నాడు.



అక్కడనుండి ఇరవై గజాల దూరంలో తన ఇల్లుండాలి కాని శ్మశానంలా, ఇళ్ళన్ని కూలిపోయి వున్న ఆ ప్రదేశంలో తన ఇళ్ళు ఎక్కడ వున్నదో తెలుసుకోలేక పోయాడు. 'తన ఇల్లు, రూం, ఈ ఇల్లు కట్టించడానికి తన తండ్రి ఎంత కష్టపడ్డాడు. ఆ ఇంట్లోనే చివరదాకా వుండి, తను ఆ ఇంట్లోనే మరణించాలనుకున్న తల్లెక్కడ? చిన్నా ఎక్కడా? ఈ ఇల్లెక్కడ? ఇప్పుడు తను దాటుకుంటూ వచ్చిన నదుల్లోనే ఎక్కడో గుర్తు పట్టలేకుండా వుండి వుంటారు. అతనికి కళ్ళలో నీరు తిరిగింది. చేసేదేమి లేక బయలు దేరాడు. దూరంగా ఒకాయన శవం మీద పడి భోరున విలపించడం చూశాడు. అదృష్టవంతుడు, శవమన్నా దొరికింది. తను అతనికన్నా దురదుష్ట వంతుడు అనుకుని నడక సాగించాడు.

అక్కడ కూడా ప్రభుత్వాదికారులు శవాలని చేరవేస్తు కనిపించారు. వారికి వివరాలు చెప్పి ఆశగా వున్నాడు. వారు చూపించిన శవాల్లో తన వారు కనిపించలేదు. వారు శవాలు కనిపించిన వెంటనే తెలుపుతామని అడ్రసిచ్చి వెళ్ళమని చెప్పి తమ పనిలో నిమగ్నమయ్యారు. అడ్రసిచ్చి అక్కడనుండి బయలు దేరాడు భాస్కర్.

శోక దేవతలా వున్న ఉషకు భర్త రావడం కనిపించింది. ఆతృతగా అటు గుదామనుకుంది. కాని భర్త ముఖం చూడగానే అర్థమయింది. అక్కడ భర్తకు ఏం పరిస్థితి ఎదురయివుంటుందో? భాస్కర్ లోనికి రాగానే అతని కాళ్ళకు చుట్టుకుని బావురుమని ఏడ్చింది. భాస్కర్ చేతితో ఆమె తల నిమురుతూ మౌనంగా ఓదార్చాడు.

అలా ఇద్దరు ఎంతసేపు వున్నారో? పోస్ట్ అనేకేక ఆ వెంటనే ఒక కవరు లోనికొచ్చి పడడంతో స్పృహలోకి వచ్చారు. భాస్కర్ కవరు చించి చదవసాగాడు. ఒక్కొక్క వాక్యం చదువుతుంటే అతడి ముఖంలో ఆనందం చోటు చేసుకోసాగింది. కవరు పూర్తిగా చదివిన అతడు, "ఉషా, అమ్మా చిన్నా బ్రతికే వున్నారు. వారికే ఆఘదా రాలేదు." అని ఉద్వేంగా అరిచాడు.

"ఆఁ" అని భర్త వద్దనుండి కవరు అందుకుని చదవసాగింది.

వైజాగ్,

ప్రియమయిన భాస్కర్‌కు,

నీ తల్లి ఆశీర్వదించి వ్రాయునది నేను, చిన్నా క్షేమము, మీరు క్షేమమని తలుస్తాను. చిన్నా మీగురించి బెంగపెట్టుకోలేదు. మేము తెందరం మాష్టారి కొడుకు పెళ్ళికి ఇక్కడికి (వైజాగ్) వచ్చాము. ఎంత రామని అన్నా వినలేదు. బలవంతాన తీసుకొచ్చారు మాష్టారు దంపతులు. నీకు వ్రాద్దామంటే సమయం లేక పోయింది. అందుకే ఇక్కడనుండి వ్రాస్తున్నాను. మేము ఇక్కనుండి నేరుగా అక్కడికి వచ్చేస్తాము కోడల్ని అడిగినట్లు చెప్పు.

ఇట్లు నీ తల్లి
సుభద్రమ్మ

వరదల వల్ల ఉత్తరం ఆలస్యంగా అందిందని గ్రహించి ఆరోజు కడుపునిండా తిని కంటినిండా నిద్రపోయారు.






# పరమాణు బాంబు

టి. గీత.
D/o టి. రణవీర్‌సింగ్
సెక్యూరిటి

ఒక్క నిమిషంలో నాశనం,
అదే పరమాణు బాంబు ఆశయం,

మానవత మరణం,
దుర్మార్గుల విజయం,

"విజయం" దుర్మార్గులదా ? అధర్మానిదా ?
"ఓటమి" మానవతదా ? ధర్మానిదా ?

విజ్ఞానం ఫలితం ఇదేనా ?

అంతరిక్షంలోకి వెళ్ళిన ఓ మానవుడా,
నీ మానవత ఎక్కడ పాతాళంలోనా ?

మానవతను మరచిన ఓ పామరుడా,
మరచిపోకు నీవు ఒక మానవుడవని.

# అనుబంధం

బాలరెడ్డి
(ఏవిడిజి)

అందానివో ! అరవిందానివో
అందమైన ప్రబంధానివో
మంధార వనికే ఆమనివో
సింధూర కాంతులు చిందే మణివో

నీ నవ్వులు నవరాగాలు
నాహృదిలో రేపు మధుర భావాలు
ఆరాగాలే అనుబంధాలు
ఆ భావాలే మధుర గీతాలు
విడ లేని మన అనుబంధం
ప్రణయ జగతికే తెచ్చును అందం
మరువలేని మన బంధం
తెచ్చును విరిజల్లుల ఆనందం